25-07-2025
శుక్రవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 62 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# భారతీయులపై ట్రంప్ పగ...

## ఇండియన్ టెకీలను తీసుకోవద్దు.. గూగుల్, మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ ఆదేశాలు !

గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ టెక్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు.



# అధికారులు అందుబాటులో ఉండాలి

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24:

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# పెట్టుబడుల సాధనే లక్ష్యం

- 26 నుంచి సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
- బ్రాండ్ ఏపి ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన



జయభేరి, అమరావతి, జూలై 24 :

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

...మిగతాది 2 లో



# ఇండియా, బ్రిటన్ భారీ డీల్

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24:

భారతదేశం, యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యూకే ప్రధానమంత్రి సర్ కీర్ స్టార్మర్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఆరు బిలియన్ పౌండ్ల వాణిజ్యం జరిగేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ఒప్పందం వల్ల యూకే ఆర్థిక వ్యవస్థకు సంవత్సరానికి 4.8 బిలియన్ పౌండ్ల మేర లాభం జరుగుతుంది. భారతదేశం నుంచి యూకేకి 11 బిలియన్ పౌండ్ల విలువైన వస్తువుల దిగుమతులు ఇప్పటికే జరుగుతున్నాయి. కొత్తగా జరిగిన ట్రేడ్ డీల్ వల్ల వస్త్రాలు, ఆభరణాలు వంటి భారతీయ ఎగుమతులు మరింతగా చౌకగా బ్రిటన్ లో లభిస్తాయి. యూకే నుంచి భారతదేశానికి ఎగుమతి చేసే వస్తువులపై

...మిగతాది 2 లో



# సోనియా లేఖ ఆస్కార్తో సమానం

- కేంద్ర ప్రభుత్వానికి పంపిన బిల్లుల ఆమోదం కోసం రాహుల్ గాంధీ హామీ

జయభేరి, న్యూఢిల్లీ, జూలై 24:

మా నాయకుడు, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ CM రేవంత్, మంత్రులు భేటీ అయ్యాను. రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే గురించి సమగ్రంగా వివరించాను. దేశంలో సామాజిక న్యాయ సాధనకు.. ఈ సర్వే ఒక దిక్సూచి అవుతుందన్న విశ్వాసాన్ని మా నాయకులు వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర శాసన సభ ఆమోదించి.. కేంద్ర ప్రభుత్వానికి పంపిన బిల్లుల ఆమోదం కోసం పార్లమెంట్ లో కార్యచరణకు హామీ ఇచ్చారు. సర్వే పై అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన నిపుణుల కమిటీ సభ్యుల అభిప్రాయాలను సైతం విన్నారు.

**సోనియా లేఖ ఆస్కార్తో సమానం : రేవంత్**

కులగణన చేపట్టినందుకు తనను అభినందిస్తూ సోనియా గాంధీ లేఖ రాశారని CM రేవంత్ తెలిపారు. ఇది తనకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అని, ఆ లెటర్ ఆస్కార్ అవార్డు, నోబెల్ ప్రైజ్తో సమానమని పేర్కొన్నారు. కులగణనను తెలంగాణ మోడల్ ఆఫ్ క్యాస్ట్ సెన్సస్ గా పిలిచేందుకు ఎవరికైనా ఇబ్బందిగా ఉంటే 'రేర్' (RARE) మోడల్ అని పిలవొచ్చని అన్నారు. 75 ఏళ్ల ప్రజాస్వామ్యంలో ఎవరూ కులగణన చేపట్టలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి విద్యాసంస్థలపై ఐటీ దాడులు



జయభేరి, హైదరాబాద్, జూలై 24:

మల్లారెడ్డి విద్యా సంస్థల ఓనర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లు, విద్యాసంస్థల్లో సోదాలు చేస్తున్నారు. ఇంజనీరింగ్,మెడికల్ సీట్ల కోసం విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేశారనే ఫిర్యాదులురావడంతో మల్లారెడ్డి కుమారుడు భద్ర రెడ్డి, ప్రీతి రెడ్డి ఇళ్లలో కొనసాగుతున్నాయి.మల్లారెడ్డి యాజమాన్యంలోని మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇతర విద్యాసంస్థల్లో కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల నుంచి అడ్మిషన్ల కోసం భారీ మొత్తంలో నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదులు ఐటీ శాఖకు అందాయి. ఈ లావాదేవీలు ఆదాయపు పన్ను రికార్డులలో సరిగా నమోదు కాలేదని ఐటీ శాఖ గుర్తించింది. దీంతో కొంపల్లిలో మల్లారెడ్డి కుమారుడు చింతల భద్ర రెడ్డి ఇంటిపై ఐటీ శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాలు భారీ నగదు లావాదేవీలకు సంబంధించిన గోప్య సమాచారం ఆధారంగా ప్రారంభమయ్యాయి. భద్ర రెడ్డి, అతని భార్య ప్రీతి రెడ్డితో సహా కుటుంబ సభ్యులను అధికారులు ప్రశ్నించారు. ఇటీవలి ఆన్‌లైన్, నగదు లావాదేవీల వివరాలను సేకరించారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో భద్ర రెడ్డి నివాసంతో పాటు, సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్స్, మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. లెక్కల్లో లేని నగదును స్వాధీనం చేసుకుంది. సోదాల సమయంలో,

...మిగతాది 2 లో

# జర్నలిస్టుల కృషి మరువలేనిది




జయభేరి, ఖమ్మం :

ప్రజాస్వామ్య దేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజాన్ని, జర్నలిస్టులను కాపాడుకుంటేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (TUWJ IJU) ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ కు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, రాగమయి దయానంద్ పాల్గొన్నారు.
ఈ ఇందిరమ్మ ప్రభుత్వం రావడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది, జర్నలిస్టుల శక్తివంచన లేని కృషి, ప్రజల ఆశీర్వాదంతోనే దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అసాధారణమైనది. పోరాడి సాధించుకున్నతెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి ఏంటో తెలుసు, బీఆర్ఎస్ పాలనలో జర్నలిస్టులకు వాక్ స్వాతంత్ర్యం కూడా లేదు. గత ప్రభుత్వంలో నిజాన్ని నిర్భయంగా రాసినందుకు జర్నలిస్టులు

...మిగతాది 2 లో

2 మేకిన్ ఇండియా సక్సెస్ స్టోరీ

2 లిక్కర్ స్కాంలో తవ్వాల్సింది చాలా ఉంది

మొదటిపేజీ తరువాయి

## ఇండియా, బ్రిటన్ భారీ డీల్

సగటు సుంకం 15 నుంచి 3 శాతానికి తగ్గించారు. ఇది యూకే కంపెనీలకు మేలు చేస్తుంది. మద్యం ఎగుమతులపై సుంకం 150 శాతం నుంచి 75 శాతం తగ్గించారు. 2035 నాటికి ఇది 40 శాతానికికి చేరుతుంది. ఈ ఒప్పందం యూకేలో 2,200 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని స్టార్మర్ పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు ఏరోస్పేస్, టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాలలో ఇంజనీర్లు, టెక్నీషియన్లు, సప్లై చైన్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి.భారతీయ ఎగుమతులపై 99 శాతం పన్నులు.. సున్నాకు వచ్చాయి. వస్త్రాలు, ఆభరణాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల భాగాలను యూకే మార్కెట్‌లోకి సులభంగా భారతీయ కంపెనీలు ప్రవేశ పెట్టవచ్చు. భారతీయ కంపెనీల నుంచి యూకేకి తాత్కాలికంగా బదిలీ అయిన ఉద్యోగులు, యూకే కంపెనీల నుంచి భారతదేశంలో తాత్కాలికంగా పనిచేసే ఉద్యోగులు, రెండు దేశాలలో సామాజిక భద్రతా చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదు. వారి స్వదేశంలో మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. ఈ మినహాయింపు ఒక సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలకు పొడిగించారు. రెండు దేశాలు రక్షణ, విద్య, వాతావరణం, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సన్నిహిత సహకారంపై అంగీకరించాయి. నేర రికార్డుల భాగస్వామ్యంతో కూడిన కొత్త ఒప్పందం కోర్టు కార్యకలాపాలకు, ఖచ్చితమైన వాచ్‌లిస్ట్‌ల నిర్వహణకు, ట్రావెల్ బ్యాన్‌ల అమలుకు సహాయపడుతుంది.నఅక్రమ వలసలను ఎదుర్కోవడానికి మెరుగైన ఇంటెలిజెన్స్ షేరింగ్, ఆపరేషనల్ సహకారంపైనా సంతకాలు జరిగాయి. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్, సీరియస్ ఫ్రాడ్, రష్షన్‌ను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది.యూకే, భారతదేశంలో పెట్టుబడుల రక్షణ కోసం బైలాటరల్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రీటీపై చర్చలు కొనసాగుతున్నాయి. స్టార్మర్ ఈ ఒప్పందాన్ని "చారిత్రాత్మకం" అని అభివర్ణించారు. ఇది బ్రిటిష్ కార్మికుల జీవన వ్యయాన్ని తగ్గించడంలో.. ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో సహాయపడుతుందని చెప్పారు. ఈ ఒప్పందం మే 2025లో ప్రకటించబడినప్పటికీ, భారత కేబినెట్ ఈ వారం దీనిని ఆమోదించింది. ఇది పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంది. అమలులోకి రావడానికి కనీసం ఒక సంవత్సరం పట్టవచ్చు. ఈ ఒప్పందం చర్చలు 2022లో మాజీ యూకే ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ హయాంలో ప్రారంభమయ్యాయి. ఇప్పటికి ఓ స్పష్టత వచ్చింది.

## పెట్టుబడుల సాధనే లక్ష్యం

**విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా...**

ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

## మల్లారెడ్డి విద్యాసంస్థలపై ఐటీ..

అధికారులు సిబ్బంది మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, ఇంటి లోపలే ఉండాలని సూచించారు. ఈ సోదాలు ఆర్థిక లావాదేవీలు, ముఖ్యంగా విద్యాసంస్థల ఫీజులు, సీట్ల కేటాయింపుకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. గతంలో కూడా మల్లారెడ్డి కుటుంబానికి చెందిన ఆస్తులపై ఐటీ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. 2022 నవంబర్‌లో కూడా మల్లారెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో దాదాపు 8 కోట్ల రూపాయల లెక్కల్లో లేని నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లోవరుసగా నాలుగైదు రోజుల పాటు సోదాలు జరిగాయి. అప్పట్లో మల్లారెడ్డి ఈ ఆరోపణలను ఖండించారు. తమ విద్యాసంస్థలు, హాస్పిటల్స్, మరియు ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను ఐటీ అధికారులకు అందజేసినట్లు చెప్పారు. అన్ని అనుమతులతో తమ సంస్థలను నడుపుతున్నామని అక్రమంగా ఎలాంటి వసూళ్లు చేయడం లేదన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, అతని కుమారుడు భద్రా రెడ్డి,కోడలు ప్రీతి రెడ్డి ఇళ్లపై ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారని వచ్చిన వార్తలు అవాస్తవమని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి స్పష్టత ఇచ్చారు 2022 లో కాళోజీ రావు యూనివర్సిటీ పీజీ సీట్ల విషయంలో తమ కళాశాల పై వేసిన కేసు విషయంలో వరంగల్ పోలీసులు వచ్చి విచారణలో భాగంగా నోటీస్ ఇచ్చారు అని తెలిపారు. పొద్దున 6 గంటలకు పోలీసులు రావడంతో అందరూ ఐటీ అధికారులు వచ్చినట్లు ప్రచారం జరిగిందని ఈ విషయంలో తమ యూనివర్సిటీ లో అడ్మిషన్స్ అన్ని సక్రమంగా జరిగాయని ఎప్పుడు కూడా విద్యార్థుల విషయంలో అవకతవకలు జరగకుండా చూడటంలో మల్లారెడ్డి యూనివర్సిటీ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

## జర్నలిస్టుల కృషి మరువలేనిది

ఎన్నో ఇబ్బందులు పడ్డారు. జర్నలిజం గౌరవప్రదమైన వృత్తి, ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను వెలికి తీసేదే జర్నలిస్టులు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంది. జర్నలిస్టులు మూడు సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారు. అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు. అక్రిడేషన్ కార్డుల విషయం వారం రోజుల్లో ఒక ప్రత్యేక సమావేశం పెట్టుకుని తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అది ఫైనల్ అయితే హెల్త్ కార్డులు విషయం సులభంగా పరిష్కారమవుతుంది. ఇక ఇండ్ల స్థలాల సమస్య, దీనిపై సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉందే తప్ప ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేవు. లీగల్ ఒపీనియన్ తీసుకుని దానికి కూడా పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. హైదరాబాద్ లో జర్నలిస్టులకు 18 ఏళ్ల క్రింద ఇచ్చిన భూమి సమస్యల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కలిసి ప్రత్యేక చొరవ తీసుకుని క్లియర్ చేయించాము కాని సుప్రీం కోర్టు ఆర్డర్ తో పూర్తి చేయలేకపోయాం. అది జర్నలిస్టు మిత్రులకు తెలుసు. ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో కూడా నేను చొరవ తీసుకున్నాను. అధికారంలో లేనప్పుడు కూడా జర్నలిస్టులు నన్ను ఆదరించారు, నా జర్నలిస్టులు కుటుంబసభ్యులను ఎవరిని మర్చిపోను, విస్మరించను.

## ఆస్తి కోసం... మనవడి ఆరాచకం

**జయభేరి, కరీంనగర్, జూలై 24:**

నానాటికీ మానవత్వం మంట కలుస్తోంది. ఇంటి కోసం వృద్ధ దంపతులను వీధిపాలు చేశాడో మనువడు. వృద్ధాప్యంలో నానమ్మ, తాతకు ఆసరాగా ఉండవల్సిన మనవడే.. దారి తప్పాడు. అనారోగ్యంతో బాధ పడుతున్న వృద్ధుల బాగోగులు చూడకుండా.. నిర్దాక్షిణ్యంగా ఇంటి నుంచి గెంటి వేసాడు. ఈ బాధలన్నీ భరించలేక.. పోలీసులను ఆశ్రయించారు ఆ వృద్ధ దంపతులు. తమను తమ మనుమడు ఇంటి నుంచి గెంటేశాడని, న్యాయం చేయాలని వృద్ధ దంపతులు పట్టణ పోలీసులను ఆశ్రయించారు.జగిత్యాల పట్టణంలోని బీర్పూర్ మండలకేంద్రంలో హనుమాన్ వాడకు చెందిన అంకం చంద్రయ్య, లక్ష్మీబాయికి కొడుకు, కూతురు సంతానం. 13 ఏళ్ల క్రితం కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. వీరికి హనుమాన్ వాడలో చిన్న ఇల్లు ఉంది. చంద్రయ్య పేరున ఉన్న ఆ ఇల్లును తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలనీ మనుమడు సతీశ్ కొద్దిరోజులుగా ఒత్తిడి తెస్తున్నాడు. దానికి వృద్ధు దంపతులు ఒప్పుకోకపోవడంతో.. సతీశ్ ఇంటి నుంచి గెంటేశాడు. దీంతో ఆ వృద్ధ దంపతులను కూతురు మంజుల ఇంటికి వెళ్లారు. మంజుల ఇంటికి వెళ్లిన సతీశ్ అక్కడ వృద్ధులపై దాడికి ప్రయత్నించాడు.దీంతో వృద్ధ దంపతులు పట్టణ సీఐ కరుణాకర్‌కి ఫిర్యాదు చేసి తమను ఆదుకోవాలని కోరారు. తాము ఎక్కడ ఉండాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్థి కోసం.. మనువడు వేదిస్తున్నాడని చెబుతున్నారు. కనీసం..కూతురు దగ్గర కూడా ఉండనివ్వడం లేదని అంటున్నారు. వృద్ధ దంపతులను వేదిస్తున్న సతీష్‌కి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, మాట వినకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కరుణాకర్ తెలిపారు.

# మేకిన్ ఇండియా సక్సెస్ స్టోరీ

**ఓవైపు రష్యా ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. మరోవైపు ఇజ్రాయెల్ పాలస్తీనాల మధ్య వార్ సాగుతోంది. ఇజ్రాయెల్ ఇరాన్ల మధ్య పరిమిత యుద్ధం జరిగింది. ఇదే సమయంలో ఇండియా పాకిస్థాన్‌ల మధ్య కూడా యుద్ధం జరిగింది. అయితే, మిగతా యుద్ధాల్లో జరగని చర్చ ఇండియా పాకిస్థాన్ యుద్ధం తర్వాత జరుగుతోంది. అదే ఆయుధాల వినియోగం. రష్యా ఉక్రెయిన్ కన్నా బలమైన దేశం. ఇజ్రాయెల్ యుద్ధ సన్నద్ధత, ఆయుధ వ్యవస్థల విషయంలో పాలస్తీనా, ఇరాన్ కన్నా బలమైన దేశం. కానీ ఈ రెండు దేశాలు తమ ప్రత్యర్థులపై దాడులు చేసే క్రమంలో వారి బలంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.**



రష్యా రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నా, ఆ యుద్ధంలో విజయం సాధించలేకపోతోందన్నది ప్రధాన ఆరోపణ. ఇక ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందినప్పటికీ, ఇరాన్ వేసిన కొన్ని రాకెట్లను అడ్డుకోలేకపోయిందన్న వాదన వినపడింది. బ్రహ్మోస్ క్షిపణులు ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా మన దేశం పాకిస్థాన్‌పై తొలిసారిగా బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిగా గుర్తింపు ఉంది. భారత్ రష్యా సంయుక్తంగా ఈ మిస్సైల్‌ను డిజైన్ చేసినప్పటికీ, మన దేశ సాంకేతికత, డిజైన్, తయారీలో భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. ఈ క్షిపణికి మన దేశంలోని బ్రహ్మపుత్ర నది పేరును, రష్యాలోని మోస్క్వా నది పేర్లను కలిపి ఈ క్షిపణికి బ్రహ్మోస్గా నామకరణం చేశారు. ఈ మిస్సైల్ వేగం, కచ్చితంగా పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలు, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడంలో కీలకంగా పనిచేశాయి.ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మన దేశీయంగా (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థ. ఇది సర్ఫేస్ టుఎయిర్ క్షిపణి వ్యవస్థ. ఇది మధ్య శ్రేణి క్షిపణులను, తక్కువ ఎత్తులో వచ్చే శత్రు డ్రోన్‌లను అడ్డుకునేందుకు వినియోగిస్తారు. దీని తయారీలో డీఆర్‌డీవోతో పాటు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కలిసి ఉత్పత్తి చేశాయి. ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్స్ 25 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంది. దీని వేగం సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తుంది. అంటే శబ్దం కంటే 2.5 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించే క్షిపణి వ్యవస్థగా చెప్పవచ్చు. దీనికి ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే, ఇది డ్రోన్‌లు, యుద్ధ విమానాలను, హెలికాప్టర్లను, వాటితో పాటు క్రూయిజ్ క్షిపణులను కూడా అడ్డుకోగలదు. అంతేకాదు, ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగలిగే సామర్థ్యం ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. ఇందులో ఏర్పాటు చేసిన రాజేంద్ర అనే రాడార్ వ్యవస్థ మల్టీపుల్‌ఫంక్షన్ ఫేజ్డ్‌అరే రాడార్ను వినియోగిస్తుంది. ఈ రాడార్ వల్ల ఒకేసారి అనేక టార్గెట్‌లను ఇది ట్రాక్ చేయగలదు.

అప్పటికప్పుడు ఆ లక్ష్యాలను ఛేదించేందుకు ఆకాష్ క్షిపణులకు డైరెక్షన్ ఇవ్వగల సామర్థ్యం ఉంది. దీని ద్వారా పాకిస్థాన్ మన సరిహద్దుల నుండి ప్రయోగించిన డ్రోన్‌లను గుర్తించి, వాటిని జామ్ చేసి, ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సైనిక స్థావరాలతో పాటు డ్రోన్ దాడుల నుండి ప్రజలను, వారి ఆస్తులను కాపాడటంలో విశేషంగా పనిచేశాయని చెప్పాలి. సరిహద్దులను దాటి వచ్చే డ్రోన్‌లను గుర్తించడం, వాటిని జామ్ చేసి ధ్వంసం చేయడం ఈ డీ4 యాంటీడ్రోన్ సిస్టమ్స్ పని. మన దేశంలోని కీలక సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలు, నగరాలు, పట్టణాలను శత్రు డ్రోన్‌ల నుండి కాపాడే రక్షణ వ్యవస్థగా దీన్ని రూపొందించారు. తక్కువ రాడార్ క్రాస్ సెక్షన్ ఉన్న చిన్నపాటి డ్రోన్‌లను కూడా గుర్తిస్తుంది. డ్రోన్‌ల కమాండ్ అండ్ కంట్రోల్ సిగ్నల్‌లను, అలాగే సిగ్నల్‌లను గుర్తించి, ట్రాక్ చేస్తుంది. పగలు, రాత్రి తేడా లేకుండా డ్రోన్‌లను గుర్తించి నిర్ధారించడానికి, ట్రాక్ చేయడానికి ఇందులో ఏర్పాటు చేసిన

> **ఎలక్ట్రిక్ బ్యాటరీలు ఛార్జ్ టైం ఎక్కువ పడుతుంది. కానీ ఇంధనం నింపడం చాలా తేలిక, తక్కువ సమయంలోనే ఇవి పని చేసేందుకు రెడీగా ఉంటాయి. పిస్టన్ ఇంజిన్‌లు కఠినమైన వాతావరణంలోనూ, అధిక ఎత్తులో పని చేయగలవు. కొన్ని ప్రతికూలతలు లేకపోలేదు. పిస్టన్ ఇంజిన్‌లు ఎక్కువ శబ్దాన్ని చేస్తాయి. సైలెంట్ ఆపరేషన్లలో వీటిని ఉపయోగించడం ప్రమాదకరం. వీటి నిర్వహణ ఎలక్ట్రిక్ డ్రోన్‌లతో పోల్చితే కొంత కష్టమైన పని. ధర కూడా ఎక్కువ. అయితే, వీటిని ఆపరేషన్ సింధూర్‌లో వాడి ఉంటారని నిపుణులు చెబుతున్నప్పటికీ, నిర్దుష్టమైన ఆధారాలు మాత్రం లేవు.**

ఎలక్ట్రోఆప్టికల్/ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు ఉపయోగపడతాయి. ఇక ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అల్గోరిథంలను వాడి, ఏ లక్ష్యాన్ని గుర్తించిందో ఆ టార్గెట్ ఉద్దేశాన్ని, ముప్పు ఎక్కడ ఉంది, ఏ స్థాయిలో ఉందని అంచనా వేసి, తదనుగుణంగా వేగంగా నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యం ఉంది. ఇది కృత్రిమ మేధస్సుతో కూడిన గగనతల నియంత్రణ, నివేదన వ్యవస్థగా చెప్పవచ్చు. ఏఐ ఆధారిత వ్యవస్థ.

దీన్ని డీఆర్‌డీవో, ఇస్రో, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన వ్యవస్థే ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ. ఇది కేవలం ఒక క్షిపణి వ్యవస్థగా చెప్పలేం. ఇది వైమానిక స్థావరాలు, రక్షణ సంస్థల ఆస్తులను శత్రువుల దాడుల నుంచి కాపాడుతుంది. శత్రువుల దాడులను ట్రాక్ చేయడం, వాటికి ప్రతిస్పందించడంలో సహాయం చేసే పాత్ర ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ప్రత్యేకత. వివిధ రక్షణ వ్యవస్థల నుంచి అంటే రాడార్లు, క్షిపణి వ్యవస్థలు, శాటిలైట్స్ నుండి వచ్చే సమాచారం సేకరించి, వాటిని పరిశీలించి, అవసరమైన సమాచారాన్ని ప్రాసెస్ చేసి అందిస్తుంది. ఇందులో ఉపయోగించే ఏఐ టెక్నాలజీ ద్వారా డ్రోన్‌లు, క్షిపణులు, విమానాలను ట్రాక్ చేసి గుర్తించడం, వాటిని ఎదుర్కొనేందుకు తక్షణ నిర్ణయాలను తీసుకుంటుంది.

సాధారణ ఎయిర్ డిఫెన్స్‌లతో పోల్చితే ఆకాష్ తీర్ చాలా వేగంగా లక్ష్యాలను గుర్తించి, వేగంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. మానవ ప్రమేయం లేకుండానే శత్రు టార్గెట్‌లను గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు రక్షణ వ్యవస్థలకు ఆదేశాలు ఇవ్వగల సామర్థ్యం ఈ వ్యవస్థ ప్రత్యేకత. డ్రోన్ స్వార్మ్ అంటే ఒకే లక్ష్యాన్ని ఛేదించేందుకు ఎక్కువ సంఖ్యలో వచ్చే డ్రోన్‌లను అడ్డుకుని నియంత్రించగల సామర్థ్యం ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. పిస్టన్ డ్రోన్ అనేది పిస్టన్ ఇంజిన్‌తో నడిచే డ్రోన్. డ్రోన్‌లు సాధారణంగా ఎలక్ట్రిక్ మోటార్ల ద్వారా నడిచేలా తయారవుతాయి. ఇందుకు బ్యాటరీలను వినియోగిస్తారు. అయితే, పిస్టన్ డ్రోన్‌లు బ్యాటరీలతో వాడే ఎలక్ట్రిక్ మోటార్లతో కాకుండా పెట్రోల్ లేదా ఇతర ద్రవ ఇంధనాలతో పని చేసే పిస్టన్ ఇంజిన్‌ను వినియోగిస్తారు. పిస్టన్ ఇంజిన్‌లు ఎలక్ట్రిక్ బ్యాటరీల కంటే ఎక్కువ శక్తినిస్తాయి. ఎక్కువ సమయం పిస్టన్ డ్రోన్‌లు గాలిలో ఎగురగలవు. దీని ద్వారా సుదూర ప్రాంతాల్లో నిఘా పెట్టడానికి, మ్యాపింగ్ చేయడానికి వినియోగిస్తారు. సుదీర్ఘంగా నిర్వహించే మిషన్లకు ఇది చాలా ఉపయోగం. ఎక్కువ శక్తిని పిస్టన్ ఇంజిన్‌లు విడుదల చేయడం వల్ల ఈ డ్రోన్‌లు బరువు ఎక్కువ ఉండే పేలోడ్‌లు, కెమెరాలు, సెన్సర్‌లను తీసుకుని ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. ఎలక్ట్రిక్ బ్యాటరీలు ఛార్జ్ టైం ఎక్కువ పడుతుంది. కానీ ఇంధనం నింపడం చాలా తేలిక, తక్కువ సమయంలోనే ఇవి పని చేసేందుకు రెడీగా ఉంటాయి. పిస్టన్ ఇంజిన్‌లు కఠినమైన వాతావరణంలోనూ, అధిక ఎత్తులో పని చేయగలవు. కొన్ని ప్రతికూలతలు లేకపోలేదు. పిస్టన్ ఇంజిన్‌లు ఎక్కువ శబ్దాన్ని చేస్తాయి. సైలెంట్ ఆపరేషన్లలో వీటిని ఉపయోగించడం ప్రమాదకరం. వీటి నిర్వహణ ఎలక్ట్రిక్ డ్రోన్‌లతో పోల్చితే కొంత కష్టమైన పని. ధర కూడా ఎక్కువ. అయితే, వీటిని ఆపరేషన్ సింధూర్‌లో వాడి ఉంటారని నిపుణులు చెబుతున్నప్పటికీ, నిర్దుష్టమైన ఆధారాలు మాత్రం లేవు. అయితే, ఈ దేశీయ తయారీ పిస్టన్ డ్రోన్ కూడా ప్రపంచవ్యాప్తంగా చర్చ సాగుతోంది.ఇలా ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియాలో భాగంగా దేశీయంగా తయారైన యుద్ధ సాంకేతికత, పరికరాలు సర్వత్రా చర్చకు దారి తీయడమే కాకుండా, ఆయా దేశాల మిలటరీ నిపుణులు ప్రశంసిస్తున్నారు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలు దిగుమతి చేసుకునే దేశాల జాబితాలో తొలి ఐదు స్థానాల్లో నిలిచే భారత్ వైపు ఇప్పుడు ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. దేశీయ ఆయుధ వ్యవస్థలను అవి దిగుమతి చేసుకునే అవకాశం ఉందని ఇప్పటికే ఈ దిశగా మన రక్షణ రంగ వ్యవస్థలతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చలు సాగుతున్నాయని మిలటరీ నిపుణులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో రక్షణ ఉత్పత్తుల్లో అమెరికా, యూరప్ దేశాలకు గట్టి పోటీనిచ్చే దిశగా ఇండియా సాగుతోందన్నది మాత్రం వాస్తవం.

# లిక్కర్ స్కాంలో తవ్వాల్సింది చాలా ఉంది

**జయభేరి, విజయవాడ, జూలై 24:**

లిక్కర్ స్కాం లో సిట్ విచారణ కొండను తవ్వి ఎలకను పట్టినట్లుందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల వ్యాఖ్యానించారు. ఎంతసేపు డిస్టిలరీ ల చుట్టే విచారణ సాగుతుంది.. లిక్కర్ స్కాం వెనుక కమీషన్లు మాత్రమే చూపుతున్నారన్నారు. కానీ క్యాష్ రూపంలోనే లావాదేవీలు నిర్వహించి.. పన్నులు చెల్లించని మద్యాన్ని పెద్ద ఎత్తున అమ్మారని ఆరోపించారు. డెన్ లు ఉన్నాయని, కిక్ బ్యాగ్స్ అందాయని,నెలకు 50 నుంచి 60 కోట్లు ముడుపులు అందాయని అంటున్నారు.. లిక్కర్ స్కాం ఇంతకే పరిమితం కాదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం లో 3500 కోట్లు మాత్రమే కాదున్నారు. డిస్టిలరిల దగ్గర నుంచి కన్స్యుమర్ వరకు మద్యం చేరడం మొత్తం కుంభకోణం మే .. లిక్కర్ స్కాంలో ప్రపంచంలో ఎక్కడ లేని అవినీతి జరిగిందని స్పష్టం చేశారు. డిజిటల్ పేమెంట్స్ లేకుండా ఓన్లీ క్యాష్‌పద్ధతి ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమేనని.. డిజిటల్



పేమెంట్స్ ఉండాలని చెప్పే ఈ యుగంలో కూడా ఓన్లీ క్యాష్ అనడం బహుశా ఎక్కడా జరగలేదన్నారు. ఓన్లీ క్యాష్ పద్ధతిలో మద్యం అమ్మకాలు చేసింది అనధికార అమ్మకాల కోసమేనని.. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను భారీగా అమ్మారు.. అనధికార మద్యం అమ్మి వేల కోట్లు దోచేశారన్నారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ స్కాం మీద శ్వేతపత్రం ఇచ్చారని.. లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ పేమెంట్స్ కేవలం 600 కోట్లు వచ్చాయన్నారు. 99 వేల కోట్లు ఎక్కడ పోయాయో తెలియదు అన్నారని. ఒక్క శాతం కూడా లిక్కర్ సొమ్ము ప్రభుత్వానికి రాలేదు అన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో చేసిన ఆరోపణలో విచారణ జరపాల్సి ఉందని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల లిక్కర్ స్కాం పై నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. YCP హయంలో ట్రస్టెడ్ లిక్కర్ అమ్మలేదు.. హానికరమైన మద్యాన్ని అమ్మారు .. అటువంటి కంపెనీలకే అనుమతులు ఇచ్చారు.. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి కిడ్నీ,లివర్ సమస్యలు వచ్చాయని కూటమి ప్రభుత్వం చెప్పింది. రాష్ట్రంలో హానికరమైన మద్యాన్ని తాగి 30 వేల మంది వరకు చనిపోయారని చెప్పారు. లక్షల మందికి నరాల బలహీనత సమస్యలు వచ్చాయని మీరు నియమించిన కమిటీలు రిపోర్ట్ ఇచ్చాయి. ఈ అంశంపై కూడా దర్యాప్తు జరగాలన్నారు. క్యాష్‌పద్ధతిలో ఎందుకు అమ్మకాలు చేశారో విచారణ జరగాలి... ట్రస్టెడ్ కంపెనీ ల లిక్కర్ ను ఎందుకు నిషేధించారో విచారణ జరగాలి..లిక్కర్ విచారణ సందర్భంగా జగన్ ను సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. జగన్ కి అవసరం అయిన వాటిని మాత్రమే సమాధానం చెప్తారు.. ఆయనకు హాని అనుకున్నవి మాత్రం నోరు విప్పరని మండిపడ్డారు. రుషికొండ ను ఎందుకు గొరిగారో చెప్పలేదు ? వివేకా హత్య విషయంలో సాక్షి గుండెపోటు అని చెప్తే దానికి సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. రక్తపు మడుగులో వివేక హత్య జరిగితే హార్ట్ ఎటాక్ అని కథలు అల్లారని మండిపడ్డారు. సమాధానం చెప్పాల్సిన పాయింట్ ను పక్కన పెట్టీ చుట్టూ ఉన్న అంశాలు మాట్లాడటం జగన్ కి అలవాటన్నారు. జగన్ అరెస్ట్ చేస్తారా లేదా అనేది చూడాలని.. విచారణను బట్టి ఏం నిర్ణయం తీసుకుంటున్నారో చూస్తున్నామన్నారు.

# నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా వుండాలి

**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు మార్గదర్శి, తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన దార్శనికుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నాంపల్లి యూసుఫియాన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ హోం మంత్రి, మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ ఆలీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అనంతరం 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. KTR నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా వుండాలి అని ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, మైనార్టీ సెల్ నాయకుడు బద్రుద్దీన్, గంధం నాగేశ్వర్ రావు, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, కడిగ శేఖర్, సోమిరెడ్డి, వీరేందర్, రహ్మాన్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










## ఎంపీడీవోను సన్మానించిన గ్రామీణ వైద్యులు

**జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉమ్మడి పీఏ పల్లి మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ నాయకుడు కేటిఆర్
- ఉమ్మడి పీఏ పల్లి మండల కేంద్రలలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**జయభేరి, పీ ఏ పల్లి :**

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ నాయకుడు కేటిఆర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలుగూరి వల్లపు రెడ్డి అన్నారు. పీఏ పల్లి, గుడిపల్లి మండల కేంద్రాలలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల పార్టీ అధ్యక్షులు ఎల్గూరి వల్లపరెడ్డి విచ్చేసి కేకు కటింగ్ చేసి కేటిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేసిన కల్వకుంట్ల తారక రామారావు నిండు నూరేళ్లు సుఖ శాంతులతో ఉండాలని మండల నాయకుల కార్యకర్తల తరపున కోరుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మునగాల అంజిరెడ్డి ,ex ఎంపీపీ ముఖ్య సలహాదారులు అర్వపెల్లి నరసింహ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్, రామావత్ హరి, రమావత్ రవి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, గోలి గిరి, ఆర్ వెంకన్న, మునగాల కృష్ణారెడ్డి, దామోదర్, చిలుముల అనిల్ కుమార్, గోర్ల వెంకటయ్య, బాష్పాక రవి, మారుపాక జగన్,పేర్ల రవి, బొల్లి గోర్ల పృధ్వి రాజ్, బాలేష్, నారాయణదాసు వెంకన్న, పల్లేటి అనిల్, కలకొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :**



విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ఎండపల్లి రాంరెడ్డి, మన్నే ఫౌండేషన్ చైర్మన్ మన్నే మహేష్ సొంత నిధులతో డయాస్ ను నిర్మించారు. అట్టి డయాస్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. బడి లో చదువుకొని దేశానికి ఉపయోగపడే మేధావులుగా తయారు కావాలని అన్నారు. పాఠశాల కు డయాస్ ను నిర్మించి అందించినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని రాబోవు రోజుల్లో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచిగా బోధించి తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలకు కావలసిన వసతులను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు అన్ని సదుపాయాలను కల్పిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశనాయక్, ఎస్సై తక్యుద్దీన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేష్ ,బిసి సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఓ బి సి సెల్ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, మాజీ ఎంపీటీసీ ఏషాబోయిన రాజయ్య, మారగోని మహేష్‌కుమార్, బేతాళ సాయి, శివ, బరిగే వీరయ్య, మన్నే మధు, ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు అందరూ చూడాల్సిన చిత్రం

- ఔరంగజేబు వంటి క్రూరమైన మొగల్ చక్రవర్తి దాష్టీకాలను చూపించిన గొప్ప సినిమా
- చరిత్ర గురుంచి గురించి కళ్ళకు కట్టినట్లు చూపించిన చిత్రం
- అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షుడు,షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జరుపుల రాజు నాయక్
- హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ సందర్భంగా షాద్ నగర్ లో సంబరాలు



**జయభేరి, షాద్ నగర్, జులై 24 :**

ధర్మం కోసం పోరాడిన ఒక యోధుడి కథే హరిహర వీరమల్లు అని, చరిత్ర గురుంచి తెలవాలంటే ఇలాంటి సినిమాలు మరెన్నో రావాలని అఖిలభారత చిరంజీవి యువత మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జరుపుల రాజు నాయక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు మూవీ రిలీజ్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఫాన్స్, జనసేన నాయకులు స్థానిక పరమేశ్వర థియేటర్ వద్దకు భారీగా చేరుకొని పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బ్యాండ్ మేలతో డ్యాన్సులు చేస్తూ హరిహర వీరమల్లు జెండాలతో బాక్స్ ఆఫీస్ ను వేటాడే బెబ్బులి పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు ఛేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ కృష్ణా నదీ తీరంలో దొరికిన విలువైన కోహినూర్ వజ్రం కులీకుతుబ్ షాల దగ్గర నుంచి మొగలుల వద్దకు ఎలా చేరిందనే విషయాన్ని అంతర్లీనంగా చెబుతుందని అన్నారు. హిందువులుగా బతకాలంటే రకరకాల పన్నులు కట్టాలనే అలనాటి అమానుష ఘటనలను స్పృశిస్తూ, తనకు అడ్డువచ్చిన రక్త సంబంధీకులనే చంపిన మొగల్ పాలకుడు ఔరంగజేబు నిజ స్వరూపాన్ని తెలిపే గొప్ప కథగా ఈ చిత్రం మిగిలిపోతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ రీల్ హీరో కాదు రియల్ హీరో అని భారతదేశంలోనే జీరో పాలిటిక్స్ చేస్తున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్, ఏకైక పార్టీ జనసేన పార్టీ అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీశైలం, పవన్ నాయక్, శంకర్ నాయక్, అరవింద్, శ్రీను నాయక్, రాజు, మంగ్య నాయక్, లింగం నాయక్, జనసేన నాయకులు, మెగ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ గుడ్డిది.. మూగది...

- అవును... 40 ఏళ్ల టీచర.. 20 ఏళ్ల స్టూడెంట్ తో

**జయభేరి, తిరుపతి జూలై 24:**

ప్రేమ హద్దులు మీరింది. వయస్సుతో సంబంధం లేకుండా చేసింది. పూతలపట్టు దగ్గరలో ఉన్న ఒక ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ స్టూడెంట్ అక్కడ పనిచేసే స్టాఫ్ మధ్య ప్రేమకు దారి తీసింది. చిత్తూరు దుర్గానగర్ కాలనీకి చెందిన 20 ఏళ్ల యువకుడు బీటెక్ చదువుతూ ప్రేమలో పడ్డాడు. ప్రేమించింది క్లాస్‌మేట్‌ను కాదు. ఆ కాలేజీ ల్యాబ్‌లో పనిచేస్తున్న దాదాపు 40 ఏళ్ల వయస్సు ఉన్న మహిళా ఉద్యోగిని ఆకర్షించాడు. పెళ్లయి భర్త నుంచి విడిపోయి జీవనం సాగిస్తున్న సదరు మహిళ అదే కాలేజీలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పని చేస్తోంది. రోజూ కాలేజీకి వెళుతున్న విద్యార్థికి ఆ మహిళతో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారింది. ఇద్దరి మధ్య వయస్సు సగం తేడా ఉన్నా.. వీళ్ల మధ్య స్నేహం కొనసాగింది. అయితే పెళ్లికి సమాజం ఒప్పుకోదని భావించిన ఇద్దరు.. తమకు అభ్యంతరం చెప్పని చోటుకు వెళ్లిపోవాలని భావించారు. ఈ మేరకు మూడు రోజుల క్రితం బెంగళూరుకు వెళ్లిపోయారు. కాలేజీకి వెళ్లిన కొడుకు ఇంటికి తిరిగి రాకపోవడంతో మూడు రోజులుగా ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు.. చిత్తూరు టూ టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా.. అసలు విషయం బయటపడింది.సాంకేతిక ఆధారంగా పోలీసులు గుర్తించారు. చిత్తూరుకు వెళ్లి ఇద్దరిని గుర్తించిన పోలీసులు తిరిగి తీసుకొచ్చారు. తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన పోలీసులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. 20 ఏళ్ల స్టూడెంట్ పేరెంట్స్‌కు, 40 ఏళ్ల మహిళ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. స్టూడెంట్‌ను పేరెంట్స్‌కు అప్పగించిన పోలీసులు.. మహిళను కూడా ఇంటికి పంపారు. దీంతో 20 ఏళ్ల స్టూడెంట్, 40 ఏళ్ల కాలేజీ స్టాఫ్ మహిళ ప్రేమ బ్రేకప్ అయ్యింది. కాలేజీలో జరిగిన యవ్వారం బయట పడడంతో స్టూడెంట్స్, కాలేజీ స్టాఫ్ ఆశ్చర్యానికి లోనయ్యారు.




## వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

**జయభేరి, ఉప్పల్ :**

చేనేతకు అండగా.. ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ గా, తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నవ యువ నాయకుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా మల్లాపూర్ వార్డ్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అలాగే నాచారం BRS పార్టీ కార్యాలయంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి హబ్సిగూడ X Road వద్ద BRS పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కట్ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, BRS పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

- కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మంద సంజీవరెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ,సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్, చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తారకరామారావు జన్మదిన వేడుకలు బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పడం జరిగింది.

## సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం



**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగుడాలో బిఎమ్ ఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ లో జిల్ల, డివిజన్ స్థాయి అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి, డీపీవో సురేష్ మోహన్, జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాద్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, పిఏసిఏస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, డివిజన్ విద్యుత్ అధికారి నరేష్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలు, ఎమ్మార్వోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి




**జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి విన్నవించుటకై మండల తహసిల్దార్ దేశ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసం మూల వేతనం కోసం, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలానికి జీతం చెల్లించడం, సిపిఎస్ రద్దు కోసం, మోడల్ స్కూల్లో నెలకొన్న అనే సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి టి ఎఫ్ సీనియర్ నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, మధుకర్, మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చిలువేరు మహేష్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, సతీష్ పాల్గొన్నారు.

# అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్

- సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, రంగారెడ్డి జిల్లా :**

ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు.

అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.







ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు, సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, 99TV చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా DRDA పిడి శ్రీలత పాల్గొని DRDA విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, TUWJ రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పెండింగ్ లో డిఏలను విడుదల చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాటం
- పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్

**జయభేరి, శామీర్ పేట, జూలై 24 :**

ఎన్నో ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పిఎస్) ఆధ్వర్యంలో శామీర్ పేట తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్న కూడా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారన్నారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని అదేవిధంగా జీవో నంబర్ 25 ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఇక సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డీ ఏ లను తక్షణమే విడుదల చేయాలని కోరారు. పీఆర్సీ అమలు చేసి జీవో నెంబర్ 317 ప్రకారం స్థానికత కోల్పోయిన వారికి స్థానికత కేటాయించాలని కోరుతూ సుమారు 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ యాదగిరి రెడ్డి కి వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు పి. తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి యు. కుమార్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల బాధ్యులు గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని తొలగించిన అధికారులు



**జయభేరి, నూగూరు/వెంకటాపురం:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని విఆర్కె పురం గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలోని ఇండ్లు నీట మునిగాయి.దీంతో నీట మునిగిన బాధిత కుటుంబాలు రోడ్డుపైనే ఉండే పరిస్థితి నెలకొంది. కాగా విషయం తెలుసుకున్న వాడబలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ స్థానిక వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు దృష్టికి తీసుకెళ్లగా ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కి సమాచారం తెలియపరచడంతో సంబంధిత అధికారులు జెసిబి తో కాలువలు తీసి వరద నీటిని తొలగించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించినందుకుగాను గ్రామస్తులు ఎస్సై కి, ఎంపీడీవోకు సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సైలు సాయికృష్ణ, తిరుపతిరెడ్డి ఎంపీఓ సురేష్,మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, విఆర్కే పురం పంచాయతీ సెక్రెటరీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన కొంతం ప్రవీణ్ ప్రమాదంలో కాలు కోల్పోవడంతో ఆయన కుటుంబానికి భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు నాగాయపల్లి శంకర్, చెక్కల బిక్షపతి లు ఇద్దరు కలిపి ఒక క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**జయభేరి, తుర్కపల్లి, జూలై 24 :**

తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కేవుల తండాలో బంజారాల తీజ్ పండుగ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు సాంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తూ అందరిని ఆకర్షించారు. నవధాన్యాలను బుట్టలో వేసి తొమ్మిది రోజులపాటు పూజలు చేసి దానిని తలలో పెట్టుకుని తండాలో ఊరేగింపు చేస్తారు .ఈ పండుగ వేడుకల్లో బీర్ల ఐలయ్య పాల్గొని వారితో కలిసి లంబాడి డాన్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయ పండుగలో తీజ్ పండుగ ముఖ్యమైందని, గిరిజనులందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలు బాగా పండి సంతోషంగా ఉండాలని నిర్వహించే పండుగలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఎస్సై తక్కుద్దీన్ ,కాంగ్రెస్ నాయకులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, నూగూరు /వెంకటాపురం :**

బారాస పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో బారాస మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది కేటీఆర్ చొరవేనని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో కేటీఆర్ సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ మార్గదర్శకంలో బీఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఉపాధ్యక్షులు శివాజీ యాదవ్, నాయకులు గద్ద వివేక్, పూజారి ఉదయ్ కిరణ్, కొండపర్తి శివకృష్ణ, నామాన సాయిరాం, కొప్పుల మల్లికార్జున్,పర్శిక పగిడిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## KTR పుట్టినరోజు సందర్భంగా రైతుల సంబరాలు




**జయభేరి, డిండి :**

డిండి మండలం సింగరాజు పల్లి గ్రామంలో రైతులు గ్రామస్తులు మాజీ సర్పంచ్ రవీందర్ రావు సమక్షంలో కేక్ కట్ చేసి బాణసంచలు కాల్చి నుత్యాలు చేస్తూ KTR నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని దేవుని మనసారా కోరుకుంటూ KTR కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## చర్ల మండల కేంద్రంలో పలు చోట్ల ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**జయభేరి, చర్ల, జులై 24 :**

చర్ల మండలంలో ఘనంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా చర్ల పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆర్. కొత్తగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువత, గ్రామ పెద్దలు కలిసి కేటీఆర్ ఫ్లెక్సీలు ఘనంగా ఏర్పాటు చేసి, ఆర్ కొత్తగూడెం సెంటర్లో కేక్ కట్ చేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి, జై కేటీఆర్ జై, జయహో అంటూ నినాదాలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసినా అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో చర్ల మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాంబాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, బీసీ సెల్ కార్యదర్శి కేప గణేష్, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, ఇరసవడ్ల రాము, పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, పాగా రాంప్రసాద్, బట్ట కొమరయ్య, సంతపురి సతీష్, సిద్ది రాజశేఖర్, కట్టం కన్నారావు, ఆలం బ్రహ్మానాయుడు, గుమ్మల నరేంద్ర, తడికల చంద్రశేఖర్, సృజన్ కుక్క దప్పు, సాయి, గాదం శెట్టి కిషోర్, గంపల రమేష్, కోటి శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గొర్ల రాజబాబు, కంగల బుచ్చిరాజు, జోగిరాజు, నాగరాజు, రాజు, అభి, నరసిహరవు, సాగర్ కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.




## క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

- ఎస్సీ, ఎస్టి, గిరిజన, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జయభేరి, హైద్రాబాద్ జులై 24 :**

క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి గిరిజన, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఏఐజి డెవలప్‌మెంట్ సహకారంతో, కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో టీఎస్ ఎఫ్ఏ 2025 సామాజిక, సినీ రంగాలలో విశిష్ట సేవలందించిన క్రియేటర్లకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. సినీ రంగానికి కళారాజ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఏఐజి డెవలప్‌మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. టీఎస్ఎఫ్ఏ 7వ ఎడిషన్‌ను ప్రారంభించడం తనకు ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. ప్రపంచ సృజనాత్మక సహకారానికి చిహ్నం అని అభివర్ణించారు. ఏఐజి దీర్ఘకాలిక విజన్‌ను వివరించారు. టీఎస్ఎఫ్ఏ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## చిత్స్వరూప!


ఆ.వె. ఆత్మ దేహ జ్ఞాన మధ్యాత్మమందురు
ఎరిగి పరమ పురుషునెరుగ వలెను
'మాయ'యనగ ప్రకృతి మారుచు
నుండును
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. ఆచరించి కొంత అష్టాంగ యోగము
సత్య మార్గమందు సాగు చుంటి
పూర్వ జన్మలోని పుణ్య విశేషమే
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. నింగి నొసగినట్టి నిరుపమ గుణధాము
డాతడందు లోన అన్ని యిచ్చె
ప్రకృతి ముఖ్యమగును ప్రాణు లన్నింటికి
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. ప్రశ్న వలననె జగమంత పరిఢవిల్లు
ప్రశ్న వలననె జ్ఞానము బడయవచ్చు
ప్రశ్న వలననె తెలియును పరము గూడ
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. యోగ సాధకులకు భోగము యందున
అధిక ప్రీతి కలుగదవని లోన
భుక్తి కొంత వరకె; ముక్తి కోరుచునుంద్రు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# దేవరకొండలో KTR జన్మదిన సంబరాలు

- ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు
- తెలంగాణ ఐటి కి బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్
- అభివృద్ధిలో రాష్ట్రానికి వన్నె తెస్తు దేశంలో అగ్రస్థానంలో రాష్ట్ర రాజకీయ దురంధరుడు కేటిఆర్
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ ఐటీ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో సేవ కొనసాగాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో బస్ స్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.లక్ష్యంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని వదిలి,రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్నా గొప్ప నాయకుడు కేటీఆర్ అని ఆయన అన్నారు. ఆ రోజు రామాయణంలో రాముడు ఏ విధంగా లోకకళ్యాణం కోసం పరిపాలన చేశారో కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ రాష్ట్రంలో రామ రాజ్యం స్థాపన కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఏ ఆశయంతో నైతే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందో ఆ ఆశయ సాధన కోసం తండ్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో అపర చాణక్యుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపిన యువ నాయకుడు కేటీఆర్ అన్నారు. నడక నడవడికలో మాటలో మంచితనం మచ్చలేని నాయకుడు కేటీఆర్ అని కితాబు ఇచ్చారు. ఉన్నత విద్యలు అభ్యసించి లక్షల్లో వేతనం ఉన్నా ఉద్యోగం వదిలి ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి అడుగు పెట్టారు అని అన్నారు. భవిష్యత్తులో కేటీఆర్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా నేడు రాష్ట్రంలో ఎదిగిందన్నారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు TVN రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, దండేకర్ ప్రసాద్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, కేతావత్ రవీందర్, కేతవత్ శంకర్, రమావత్ రమేష్, రమావాత్ తులిసీరాం,జనీబాబా, మకాం చంద్రమౌళి,రేపాని ఇద్దయ్య,పాత్లవత్ దశ్రు నాయక్,పొట్ట మురళి,పగిడిమర్రి నాగరాజు, నిరంజన్,పాత్లవత్ లక్ష్మణ్,సత్యనారాయణ, పొట్ట మదు,జానీ, పగిడిమర్రి సతీష్, శిమర్ల శ్రీను,చాట్ల రాములు,మాడం రాములు,జమీర్ బాబా, వెంకటయ్య, జంగీర్,గండూరి లక్ష్మణ్,కొమ్ము ఉదయ్, ఎర్ర విజయ్, వదత్య గణేష్, జాఫర్,అశోక్, నూనె గోపాల్, జంగయ్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లన్న ఆలయానికి 27రోజుల్లో రూ.4.17కోట్ల ఆదాయం..!

**జయభేరి, శ్రీశైలం జూలై 24:**

భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి హుండీలను దేవస్థానం అధికారులను గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా రూ.4.17 కోట్ల ఆదాయం నగదు రూపేణ ఆదాయం సమకూరిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయం గత 27 రోజుల్లో భక్తులు (జూన్ 27 నుంచి జులై 23 వరకు) సమర్పించిన హుండీల ద్వారా రూ.4,17,61,215 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అలాగే, 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కిలోలకుపైగా వెండిని భక్తులు కానుకల రూపంలో సమర్పించారన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జయభేరి, మెట్ పల్లి:**

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు.గురువారం మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం(కళా నగర్) లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశంను నిర్వహించారు..ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు.మెట్ పల్లి డివిజన్లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారుఎం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మల్లాపూర్ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన బాబు రామ్ నాయక్

**జయభేరి, చింతపల్లి :**



చింతపల్లి మండలంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులుకేతావత్ బాబురామ్ నాయక్ నాయకత్వంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మండల విద్యా అధికారి (ఎంఈఓ) ని కలసి వినతిపత్రం అందజేశారు. చింతపల్లి పట్టణం పరిధిలో అనుమతులేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు విద్యా చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆరోపించారు. గుర్తింపు లేకుండా పాఠశాలలు నడిపించడం, అనుమతి లేకుండా ఎల్కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించడం, అధిక ధరలకు పబ్లికేషన్ పుస్తకాలు, యూనిఫాంలను బలవంతంగా అమ్మడం, అర్హత లేని టీచర్లను నియమించడం, పర్మిషన్ లేకుండా హాస్టళ్లను నడపడం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బార్ షాపులు, ఫంక్షన్ హాల్స్ సమీపంలో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులకు హాని కలిగే పరిస్థితులు సృష్టించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చే యాజమాన్యాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే వీరికి సహకరించే అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓని కోరారు. తక్షణ స్పందన లేకపోతే జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పోరాటం కొనసాగిస్తామని బాబురామ్ నాయక్ హెచ్చరించారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

# ఆ పరిస్థితి వస్తే ఆత్మహత్య మేలు..?

**జయభేరి, హైదరాబాద్:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా చిట్‌చాట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫోన్ ట్యాపింగ్‌పై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ చట్ట విరుద్ధం కాదన్న రేవంత్, అయితే అది సరైన అనుమతులు తీసుకొని జరగాలని అన్నారు.

**కుటుంబ సభ్యుల ఫోన్లు వింటే..ఆత్మహత్యే మేలు**

ఫోన్ ట్యాపింగ్ విషయంలో వ్యక్తిగత హద్దులు ఉండాలని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తి సొంత కుటుంబసభ్యుల ఫోన్ కాల్స్ వింటుంటే.. అలాంటి పరిస్థితి వస్తే ఆత్మహత్య చేసుకోవడం మేలు. నేను అలాంటి పనులు చేయను అని ఆయన స్పష్టం చేశారు.

**చట్ట ప్రకారం ట్యాపింగ్ సాధ్యమే..కానీ పర్మిషన్ తీసుకోవాలి**

ఫోన్ ట్యాపింగ్ అనేది చట్ట విరుద్ధం కాదు. కానీ దానికి సంబంధించి సరైన అనుమతులు, కారణాలు ఉండాలి. ప్రభుత్వ లెవల్లో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేయాలి. స్వచ్ఛందంగా, వ్యక్తిగత కక్షతో ట్యాపింగ్ చేయడం తగదు, అని పేర్కొన్నారు.

**ఆర్ఎస్ ప్రవీణ్ ఫిర్యాదు నేపథ్యంలో విచారణ**

ఫోన్ ట్యాపింగ్ వివాదంపై మొదటి ఫిర్యాదు విపక్ష నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఇప్పటికే విచారణ ప్రారంభమైందని తెలిపారు. ఈ కేసులో సిట్ విచారణ జరుగుతోందని, తమ ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోకుండా విచారణ కొనసాగిస్తోందని రేవంత్ పేర్కొన్నారు.

నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని అనుకుంటున్నా, సీఎం రేవంత్ తనపై ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలను సూటిగా ఖండించారు. నా ఫోన్ ట్యాప్ అయ్యి ఉంటే నన్ను కూడా విచారణకు పిలిచేవారు. నా ఫోన్ ట్యాపింగ్ కాలేదని నేను నమ్ముతున్నాను అని చెప్పారు.

**సిట్‌ను డిక్టేట్ చేయను రేవంత్**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఏర్పాటైన SIT ఎస్ఐటి, స్పెషల్ ఇన్విటేషన్, టీం స్వతంత్రంగా పని చేస్తోందని, ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడికి తలొగ్గదని రేవంత్ తెలిపారు. సిట్ అధికారులను నేను డిక్టేట్ చేయను. వాళ్లు చట్టపరంగా తమ దర్యాప్తు కొనసాగిస్తారు అని ఆయన స్పష్టం చేశారు.

**ముగింపు:**

ఫోన్ ట్యాపింగ్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో కుదిపేస్తున్న సమయంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఆయన వ్యాఖ్యలు అధికార పార్టీకి పారదర్శకత, న్యాయపరమైన దిశగా ప్రభుత్వం నడుస్తోందన్న సంకేతాలను ఇస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు?

- ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జయభేరి, కరీంనగర్:**



ఎరువుల దుకాణాదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల సిపిఎస్సి వివిఎల్ఈ, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బ తింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓర్సు ముత్యాలు

**జయభేరి, డిండి :**

వావిల్ కోల్ (వడ్డెర గూడెం) BRS పార్టీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు హైదరాబాదులోని టిటిడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో KTR పుట్టినరోజు సందర్భంగా KTR నిండు నూరేళ్లు అష్ట ఆరోగ్యాలతో విదా జిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

# డిండి మండల కేంద్రంలో KTR జన్మదిన వేడుకలు

- ఘనంగా BRS పార్టీ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు - BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



**జయభేరి, డిండి :**

డిండి మండలం కేంద్రాల్లో ఏర్పాటు చేసిన BRS పార్టి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిండి మండలం BRS నాయకులు మాజీ జెడ్పిటిసి రాఘవ చారి, BRS డిండి పట్టణ అద్యక్షులు గిరమోని శ్రీను, పున్నా లింగమయ్య, BRS యువజన విభాగం అధ్యక్షుడు రషీద్, పట్టణ అధ్యక్షులు గ్రంథం సురేష్ నేత, మైనార్టీ నాయకులు పీర్ మొహమ్మద్ అజయ్ భసీద్, BRS నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేలపట్ల పుల్లమ్మ మృతి చాలా బాధాకరం

- కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి గ్రామం బిసి కాలనీకి చెందిన నేలపట్ల పుల్లమ్మ మృతి చెందడం చాలా బాధాకరం. నిరుపేద కుటుంబమైనటువంటి నేలపట్ల పుల్లమ్మ కుమారుడు నేలపట్ల బిక్షం ని పరామర్శించి వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి వీరితో గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, బీసీ కాలనీ మరి కృష్ణయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నేలపట్ల సైదమ్మ, గోలి మల్లయ్య, గోలి సత్తయ్య,దారం శ్రీనివాస్, గోలి మారయ్య, గోలి వెంకటయ్య, గోలి రాములు,నేలపట్ల రాములు, మండలి యాదయ్య, భూతరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు

- మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళం

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న "ఆనంద నిలయం" అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీ వేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, వి. సత్యనారాయణ, బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీ.హెచ్. వెంకయ్య చౌదరి అందజేశారు. ఈ మేరకు భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.



# మహేష్ బావ బంగారం..

సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంత బిజీ స్టారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే ఆయన ఎంత పెద్ద స్టార్ హీరో అయినా ఫ్యామిలీకి ఇవ్వాల్సినంత టైం ఇస్తాడు. ఇతర తెలుగు హీరోలతో పోలిస్తే మహేష్ బాబు తన కుటుంబంతో విదేశీ టూర్స్‌కి ఎక్కువగా వెళ్లే వ్యక్తిగా గుర్తింపు పొందారు. సినిమాలు, ఫ్యామిలీ రెండింటినీ సమర్థంగా మేనేజ్ చేస్తూ ఫ్యామిలీ మ్యాన్‌గా పేరు తెచ్చుకున్నాడు. ప్రతి సినిమా పూర్తయిన తర్వాత ఫ్యామిలీతో ఓ వెకేషన్‌కు వెళ్లడం ఆయనకు అలవాటే. ఇది ఆయనకు మానసికంగా మంచి రిలీఫ్‌ను ఇస్తుంది. 'గుంటూరు కారం' షూటింగ్ టైమ్‌లో మహేష్ బాబుకు వరుసగా వ్యక్తిగత సమస్యలు ఎదురయ్యాయి. ఒకే ఏడాదిలోనే తల్లి ఇందిరా దేవి, తండ్రి కృష్ణ, అన్నయ్య రమేష్ బాబును కోల్పోయాడు. ఈ విషాద సమయంలో కూడా మహేష్ తన బాధను బయటపడనివ్వకుండా, కుటుంబానికి మద్దతుగా నిలిచిన తీరు అసాధారణం. ఈ విషయాన్ని మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహేష్ తన బాధను లోపలే దాచుకున్నాడు. తాను ఎక్కడా కుంగిపోకుండా కుటుంబానికి బలంగా నిలిచాడు. తల్లిదండ్రులను, అన్నయ్యను కోల్పోయిన తర్వాతా అందరికీ ఆత్మస్థైర్యం ఇచ్చాడు మహేష్ అని శిల్పా తెలిపారు. ఇక తన సోదరి గురించి మాట్లాడుతూ.. నమ్రత అంటే నాకు చాలా ఇష్టం, ఆమె కూడా నన్ను చాలా స్నేహపూర్వకంగా చూసుకుంటుంది అని చెప్పుకొచ్చింది శిల్పా.. 90లలో కొన్ని బాలీవుడ్ సినిమాల్లో నటించిన శిల్పా శిరోద్కర్, ఇటీవల బిగ్ బాస్ హిందీ సీజన్ 18లో కంటెస్టెంట్‌గా పాల్గొంది. ఆమె అప్పుడప్పుడూ మహేష్ ఫ్యామిలీ గురించి మాట్లాడుతూ అభిమానులని అలరిస్తూ ఉంటుంది. మహేష్ బాబు విషయానికి వస్తే.. ప్రస్తుతం మహేష్ బాబు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఒక భారీ యాక్షన్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఇది SSMB29 పేరుతో ఓ బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీగా రూపుదిద్దుకుంటోంది. 2027లో ఈ చిత్రం విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మహేష్ బర్త్‌డే సందర్భంగా ఆగస్ట్ 9న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వస్తుందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి.

# అంబరాన్ని తాకిన అభిమానం



అగ్ర హీరో ఎన్టీఆర్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మ్యాన్ ఆఫ్ మాసెస్, సిల్వర్ స్క్రీన్ డైనమైట్ అంటూ అభిమానులు ఆయన్ని గర్వంగా పిలుస్తుంటారు. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఎన్టీఆర్ క్రేజ్ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించిన స్పైయాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. హిందీలో ఎన్టీఆర్ నటించిన తొలిస్ట్రెయిట్ చిత్రమిదే కావడంతో అంచనాలు మరింత ఎక్కువయ్యాయి. ఈ సినిమా కోసం కొందరు అభిమానులు వినూత్నరీతిలో ప్రమోషన్స్ నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సరికొత్త పంథాలో ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రత్యేక ఏర్పాట్లతో విమానాల ద్వారా ఆకాశంలో ఎన్టీఆర్, వార్ 2 అనే పేర్లను డిస్‌ప్లే చేశారు. గగనవేదికపై తమ అభిమాన కథానాయకుడి పేరు చూసుకొని అక్కడి ఫ్యాన్స్ థ్రిల్ ఫీలయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందించిన 'వార్ 2' చిత్రానికి ఆయాన్‌ముఖర్జీ దర్శకత్వం వహించారు.



# ముద్దుగుమ్మ అల్లాడిపోతోంది

సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది స్టార్స్‌గా ఎదిగారు. ఆ ముద్దుగుమ్మ ఎవరో కాదు శివాత్మిక రాజశేఖర్. స్టార్ హీరో రాజశేఖర్, జీవిత కూతురు శివాని రాజశేఖర్. ఈ ముద్దుగుమ్మ 2స్టేట్స్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి మార్కులు కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఆతర్వాత తమిళ్ ఇండస్ట్రీలో అదృష్టం పరీక్షించుకుంది. కానీ అక్కడ కూడా అంతగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత తిరిగి తెలుగులో సినిమాలు చేసింది. 2021లో వచ్చిన అద్భుతం అనే సినిమాలో నటించి మెప్పించింది. తేజ సజ్జ ఈ సినిమాలో హీరోగా నటించాడు. ఈ సినిమా వచ్చింది పోయింది కూడా ఎవరికీ తెలియకుండా పోయింది. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ అనే సినిమా చేసింది కానీ ఈ మూవీ కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. అలాగే మరోసారి తమిళ్ లో నెంజుక్కు నీతి అనే సినిమా చేసింది. ఆతర్వాత వరుసగా 'శేఖర్', కోట బొమ్మాళి పీ.ఎస్, విద్య వాసుల అహం అనే సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆహా నా పెళ్ళంట అనే వెబ్ సిరీస్ తో ఆకట్టుకుంది. దాంతో ఈ చిన్నది సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ భామ తన అందాలతో అభిమానులను కవ్విస్తుంది.



# గుమ్మడి కాయంత అందం

గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తున్న ఈ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? తొలి సినిమాతోనే అభిమానులను ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రియా ప్రకాష్ వారియర్. ఒకేఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిన ముద్దుగుమ్మల్లో ప్రియా ప్రకాష్ వారియర్ ఒకరు. ఈ క్రేజీ బ్యూటీ సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కుగా బిజీగా గడిపేస్తోంది. చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. కేవలం ఒక్క వీడియో క్లిప్‌తో రాత్రికి రాత్రే పాపులర్ అయ్యింది ప్రియా ప్రకాష్ వారియర్. కన్ను కొట్టి కుర్రకారును కట్టిపడేసింది. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. కానీ ప్రియా ప్రకాష్ కు మంచి క్రేజ్ వచ్చింది. ఆతర్వాత మలయాళంలో వరుసగా సినిమాలు చేసింది. ఇక తెలుగులో నితిన్ హీరోగా నటించిన చెక్ అనే సినిమాతో అడుగు పెట్టింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కేరళకు చెందిన ఈ బ్యూటీ మలయాళ సినిమాలతో పాటు తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. మొన్నామధ్య పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ హీరోయిన్ గా కాదు. తేజ్ సిస్టర్ గా కనిపించింది ఈ భామ. ఈ సినిమా తర్వాత మరో సినిమా ఓకే చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటోంది. హాట్ ఫోటోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ చిన్నది. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ళ మతి పోగొడుతున్నాయి.

# హరిహర వీరమల్లులో ఆ సీన్స్ అన్ని డిలీట్.. కొత్త వర్షెన్ ఎంత నిడివితో వస్తుంది..!



పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన సినిమా హరి హర వీరమల్లు భారీ అంచనాల మధ్య జూలై 24న విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాకి మంచి ఆదరణే లభించింది. ఈ క్రమంలో హైదరాబాద్ లో సక్సెస్ మీట్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేశారు పవన్ కళ్యాణ్. అయితే చిత్రంలోని కొన్ని సీన్లపై ఆడియెన్స్ నుంచి నెగెటివ్ టాక్ వచ్చింది. ముఖ్యంగా సెకండాఫ్‌లో ఉన్న హార్స్ రైడింగ్ సీన్లు, వీఎఫ్ఎక్స్ వర్క్ పట్ల అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకుంది. కొన్ని సన్నివేశాలను కట్ చేస్తూ నిడివిని తగ్గించారు.

సెకండాఫ్‌లోని హార్స్ రైడింగ్, తోడేలు తదితర సీన్లను పూర్తిగా తొలగించారని సమాచారం. ముఖ్యంగా కోహినూర్ వజ్రం కోసం జర్నీకి సంబంధించిన భాగాలను కట్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తం మీద సినిమాకు 2 గంటల 42 నిమిషాల నిడివి ఉండగా, ఇప్పుడు దాన్ని 2 గంటల 22 నిమిషాలకు ట్రిమ్ చేశారు. ఈ మార్పులతో గురువారం రాత్రి నుంచే అన్ని థియేటర్లలో షోస్ నడిచాయి. ఇక మూవీకి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేయగా, ఈ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, సోషల్ మీడియా ట్రోల్స్, నెగటివ్ కామెంట్స్‌ను పట్టించుకోవద్దని తెలిపారు. "విమర్శలు వస్తే, మన స్థాయిని గుర్తు చేస్తున్నట్టే," అని అభిప్రాయపడ్డారు. విమర్శలను ఎదుర్కొని, అభిమానుల జోష్‌ను పెంచేలా మాట్లాడారు. జీవితం ఆనందంగా గడపాలి అనే సందేశం కూడా ఇచ్చారు.

జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన హరిహర వీరమల్లు చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, అనసూయ ఓ ప్రత్యేక పాటలో కనిపించారు. బాబీ డియోల్ ఔరంగజేబ్ పాత్రలో మెప్పించగా, సునీల్, రఘుబాబు, నాజర్ కీలక పాత్రలు పోషించారు. నిర్మాత ఏఎం రత్నం ఈ మూవీని సమర్పించారు. కీరవాణి అందించిన సంగీతం సినిమాకి స్పెషల్ అట్రాక్షన్ అయింది. ప్రస్తుతం కొత్త ఎడిటెడ్ వెర్షన్ థియేటర్లలో ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ప్రేక్షకులకి ఇది ఒక విధంగా కొత్త అనుభూతి ఇవ్వనుందని అంటున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com